## ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు



### పాల్గొన్న డిఎం - హెచ్

గార్ల (గౌతమ్ న్యూస్): మండల పరిధి ముల్కనూరు ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డి ఎం అండ్ హెచ్ ఓ జి మురళీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆయన ఆడి పాల్గొన్నారు. క్షేత్రస్థాయి వరకు వైద్య ఆరోగ్య సేవలు ప్రజలకు అందించాలన్నారు. రిజిస్టర్లను నివేదికలను ఆయన పరిశీలించారు. పాడి పంటలు జీవనదులు అటవీ సంపద జానపద జీవితంలో సుఖాలకు ప్రతీకలైతే, కరువు కాటకాలు తుపానులు భూకంపాలు కష్టాలకు సంకేతాలని, సుఖాలను పొంది కష్టాలను ఎదుర్కొనేందుకు జానపదులు ప్రకృతిని పూజిస్తారని డాక్టర్ రాజకుమార్ జాదవ్ పేర్కొన్నారు. ప్రకృతి ఆరాధనకు నిలయంగా జీవ వైవిధ్యాన్ని కాపాడే పండుగ, తెలంగాణ జాతి విశిష్టతను ప్రత్యేకతను ప్రపంచవ్యాప్తంగా చాటుతున్నది బతుకమ్మ పర్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సక్కుబాయి డి పి ఓ పి రవీందర్ హెచ్ ఇ ఓ రామకృష్ణ డి పి హెచ్ ఎన్ ఓ కే మంగమ్మ, ఇస్మాయిల్ భేగ్ సూపర్వైజర్స్ ఎంఎల్ హెచ్పిఎస్ ఏఎన్ఎంఎస్ విద్యార్థులు పాల్గొన్నారు



## మహాలక్ష్మి దేవి అవతారంలో దుర్గాదేవి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలో టేకులపల్లి, ముత్యాలంపాడు, కోయగూడెం, మద్రాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలో దసరా పండగ పురస్కరించుకొని బతుకమ్మ ఆటలు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు మంగళవారం శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో కొలువుదిరిన శ్రీ కనకదుర్గదేవి శరణవరాత్రి ఉత్సవములలో ప్రత్యేక ఆకర్షణగా 6 వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారమెత్తారు గ్రామాలలో అనేకమంది భక్తులకు ఈ సందర్భంగా "కుంకుమార్చన "ప్రత్యేక పూజ కార్యక్రమం చేస్తూ భక్తులందరూ అమ్మవారిని దర్శించుకుంటున్నారు, సోమవారం రాత్రి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా ఆలయ కమిటీ వారు ప్రతి ఒక్కరు అమ్మవారిని దర్శించుకోవాలని ప్రత్యేక ఏర్పాటు చేశారు.

## మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న






మక్తల్ (గౌతమ్ న్యూస్): మున్సిపల్ చైర్మన్ పావని అధ్యక్షతన నిర్వహించిన మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధి కలసి కృషి చేయాలని ఎమ్మెల్యే మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ లో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు సూచించారు.

## చిన్నారి కెరటం జాల్దికి మొక్కతో దీక్ష ఇచ్చిన

### ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్ చిన్నారులకు చిన్నతనం నుంచి ప్రకృతి పైన అవగాహన కల్పించుటకు ప్రకృతి సేవలు చేయుటకు చిన్నారులకు కూడా ప్రకృతి హరిత దీక్షలు ఇచ్చి మొక్కలు నాటించే కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నాను, ఈరోజు తేదీ6-10-2024న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెరటం జల్దీ. శ్యామ్ వినీల దంపతుల కుమారుడు చిరంజీవి నిర్వాంచ్ (వయస్సు 10 నెలలు)కు ప్రకృతి హరిత దీక్షను ఇచ్చి పేరెంట్స్ యొక్క సపోర్టు తో మొక్కలు నాటించే కార్యక్రమంలో భాగస్వాములను చేస్తున్నాను, ఈ చిన్నారులు పెరిగినట్టు గానే వీరు నాటి నటువంటి మొక్కలు పెరిగి వారి యొక్క మంచి జీవనానికి, ఆరోగ్యానికి, కాలుష్యం లేని వాతావరణం లో వారు మంచి వాతావరణంలో జీవించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేస్తున్నాను అని మీకు తెలియజేయుటకు సంతోషిస్తున్నాను .

## సింగరేణి ఫ్యామిలీ డే - బతుకమ్మ వేడుకలు-2024

### కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలను నిర్వహించిన కొత్తగూడెం సింగరేణి యాజమాన్యం



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా అధ్యక్షురాలు శ్రీమతి జి.మధురవాణి షాలేం రాజు గారు ఫ్యామిలీ డే %డ% బతుకమ్మ వేడుకలు-2024 సందర్భంగా కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులకు ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు నిర్వహిస్తున్న ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే - బతుకమ్మ వేడుకలు-2024 కొత్తగూడెం ఏరియా నందు 09.10.2024న ప్రగతివనం, రుద్రంపూర్ నందు జరుగునని, బహుమతుల ప్రధానం ఈ వేడుకలలో ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవ అధ్యక్షురాలి గారితో పాటు లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్ మరియు కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# విద్యా పర్తి గా వనపర్తి !!

## గుర్రాలశాల లో డిగ్రీ కళాశాల!!

## టైపు కృష్ణయ్య కృషి నేటికీ చెక్కుచెదరలేదు!!

## ఈ నెల 10న టైపు కృష్ణయ్య వర్ధంతి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వనపర్తి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత సంతరించుకుంది, ఇందుకు ప్రత్యేక నిదర్శనం వనపర్తి పట్టణంలోని కేటీఆర్ నగర్ లో 1950లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కోసం తన భవనాన్ని ప్రభుత్వానికి ఇవ్వడంతో ఇక్కడ అప్పట్లోనే ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశారు, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుతో పాటు 1974 లో రాజుల కాలంలో గుర్రాల శాల గా ఉన్న ఆనాటి వనపర్తి సంస్థానాధీశులు తన ట్రస్ట్ స్థలాల తో పాటు భూములు లేఅవుట్ ద్వారా అమ్మడం వల్ల వనపర్తి పూర్తిస్థాయిలో విస్తరించింది ఇందులో భాగంగానే ఏర్పాటు ఆయన పేరు మీద కేడిఆర్ నగర్ ఏర్పాటు కావడమే ఇందుకు నిదర్శనం వనపర్తి నేటి తరంలో విద్యా ప్రతిగా పేరు పొందడానికి ప్రధాన కారణం అప్పట్లోనే కొల్లాపూర్ నియోజక వర్గం వీపనగండ్ల



మండలానికి చెందిన కీర్తిశేషులు టైపు కృష్ణయ్య అలియాస్ మున్నూరు కృష్ణయ్య వనపర్తి లో నివాసం ఏర్పరచుకొని వనపర్తి సంస్థానా దిశలు రాజారామేశ్వరరావు ఇచ్చిన గుర్రాలశాల గా ఉన్న స్థలంలో 1974లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేశారు, అప్పట్లో ఉమ్మడి జిల్లాలో వనపర్తి తో పాటు జడ్చర్ల, పాలెం, గద్వాల, మహబూబ్నగర్ ప్రాంతాలలో మాత్రమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నాయి, అయినప్పటికీ వనపర్తిలో ఏర్పాటు అయినా ప్రభుత్వం డిగ్రీ కళాశాల లో విద్యను అభ్యసించడానికి ఉమ్మడి జిల్లాల్లో అప్పట్లో వేల సంఖ్యలో విద్యార్థులు వనపర్తిలో డిగ్రీ చదువు తోపాటు పాలిటెక్నిక్ కళాశాల లో పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేయుటకు వనపర్తి వైపు మొగ్గుచూపుతో అధిక సంఖ్యలో ఇక్కడ విద్యాపరంగా ఎంతో పేరు పొందడం వల్లనే ప్రస్తుతం వనపర్తి విద్యాపర్తి గా పేరు పొందింది, గుర్రాల శాలలో రేకుల షెడ్డులో ప్రారంభమైన డిగ్రీ కళాశాల ఆ తర్వాత 1983లో ప్రభుత్వ ఆధీనంలో కలిసింది, అంతవరకు కొల్లాపూర్ నియోజక వర్గం వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన




కీర్తిశేషులు టైపు కృష్ణయ్య గతంలో పోలీస్ శాఖల్లో పనిచేసి వివిధ ప్రాంతాలలో నాగర్ కర్నూల్ గద్వాల, కల్వకుర్తి, ప్రాంతాలలో పోలీస్ శాఖలో సీసీగా పనిచేసిన ఆయన ఆ తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి వనపర్తి పట్టణ కేంద్రంలో టైప్ ఇన్స్టిట్యూషన్ ఏర్పాటు చేశారు,ఈ టైప్ ఇన్స్టిట్యూషన్ అప్పట్లో మొట్టమొదటి టైప్



ఒకనాటి గుర్రాలశాల లోని కళాశాల వ్యవస్థాపకులు టైపు కృష్ణయ్య

ఇన్స్టిట్యూషన్ గా ఇప్పటికి పేరు ఉంది, టైపు ఇన్స్టిట్యూషన్ నెలకొల్పి విద్యార్థులకు టైప్ రైటింగ్ లో విద్య నేర్పిస్తూ జీవనం కొనసాగిస్తున్న టైపు కృష్ణయ్య కేటీఆర్ నగర్ లో గుర్రాల శాలలో డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి కళాశాలలను నడిపించారు, అప్పట్లో 89 మంది టీచింగ్



నాన్ టీచింగ్ ఉద్యోగులను నియమించుకొని ప్రారంభించిన ఈ డిగ్రీ కళాశాల నేడు ప్రభుత్వంలో కలిసింది ప్రస్తుతం మహిళా డిగ్రీ కళాశాలగా కొనసాగుతుంది, అప్పట్లో ఈ కళాశాలలో పనిచేసిన ఎంతో మంది ఉద్యోగులు ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులుగా వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నత ఉద్యోగ బాధ్యతలు చేపట్టి పదవి విరమణ కూడా పొందడం విశేషం కులాల కచ్చితంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ఓసి మైనార్టీ ఓసి కులాలకు చెందిన ప్రతి ఒక్కరికి అప్పట్లో ప్రాధాన్యత ఇచ్చి డిగ్రీ కళాశాలలో ఉద్యోగం కల్పించిన ఘనత టైపు కృష్ణయ్యకే దక్కుతుందని ఇప్పటికి ఈ ప్రాంత ప్రజలు మేధావులు విద్యార్థులు మర్చిపోలేక పోతున్నారు, 1985 సంవత్సరం అక్టోబర్ 10న కీర్తిశేషులు టైపు కృష్ణయ్య మరణించారు, ఈ నెల 10న 39వ వర్ధంతి వేడుకలు నిర్వహించుకుంటున్న సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం కోసం గౌతమ్ న్యూస్ దినపత్రిక ప్రత్యేక కథనం పాఠకులకు గుర్తు చేయడం విశేషం ప్రస్తుతం ఆయన ఏకైక కుమారుడు సీనియర్ న్యాయవాది బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు మున్నూరు రవీందర్ తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తన తండ్రి జ్ఞాపకాలను చెదరకుండా కాపాడుతూ ఆయన ఆశల కోసం కృషి చేయడం విశేషం మొత్తం మీద 1974 సంవత్సరంలో రాజుల కాలంలో వనపర్తి సంస్థానాధీశులు రాజా రామేశ్వరరావు సంబంధించిన గుర్రాల శాలలో టైపు కృష్ణయ్య కళాశాలను ఏర్పాటుచేసి ఈరోజు చరిత్రలో మైలురాయిగా మిగిలిపోయింది వనపర్తి విద్యా అభివృద్ధి రాజా రామేశ్వరం తో పాటు టైప్ కృష్ణయ్య చేసిన కృషి ఇప్పటికి ఈ ప్రాంత ప్రజలు మర్చిపోలేకపోతున్నారు, వాళ్ల కృషి వల్లనే వనపర్తికి విద్య పరంగా ఎంతో అభివృద్ధి వచ్చిందని ఇక్కడ అనేక విద్యాసంస్థలు నెలకొన్నాయని ప్రజలు అంటున్నారు,

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆదాయం పెంపు

### జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ,

### జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్,




నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, వ్యవసాయ సహాయ సంచాలకులు సంధ్య రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు వరి మొక్కజొన్న ప్రత్తి పంటలలో స్వల్పకాలికంగా ఆదాయాన్ని పొందుతున్నప్పటికీ దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్ ఫామ్ సాగుతోనే సాధ్యమని తెలిపారు ముఖ్యంగా వరి మొక్కజొన్న ఇతర ఆరుతడి పంటలకు కోతులు అడవి పందులు వన్య మృగాల బెడద ఎక్కువగా ఉండటంతో పాటుగా నీటిని ఎక్కువగా వినియోగిస్తాయి వీటి అధిగమించడానికి ఆయిల్ పామ్ సాగు ఎంతో ఉపయోగం గా




ఉంటుంది ఆయిల్ పామ్ పంటను కోతులు అడవి పందులు ముట్టవు ఒక ఎకరా వరి పండించడానికి సరిపోవు నీటితో 5 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయవచ్చని దేశంలోనే ఏ పంటకు లేనటువంటి చట్టబద్ధత ఆయిల్ ఫామ్ పంటకు కల్పించబడిందని ఈ చట్టం ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన కంపెనీల ద్వారా పండించిన ఆయిల్ ఫామ్ దిగుబడులను సంబంధిత కంపెనీలు నేరుగా రైతు వద్ద కొనుగోలు చేస్తారని ఇతర స్వల్పకాలిక పంటలతో పోలిస్తే ఆయిల్ పాం పంట ద్వారా సంవత్సరానికి రెట్టింపు ఆదాయం పొందవచ్చని జిల్లావ్యాప్తంగా 2000 ఎకరాల్లో సాగు చేయాలని ప్రణాళిక చేయడం జరిగింది. ఈ పంట సాగు కోసం డ్రిప్పు సాగు విధానం కోసం ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని అదేవిధంగా మొక్కల కొనుగోలుకు నిర్వహణకు కూడా సుమారుగా 26450 ఎకరాకు సబ్సిడీ అందజేస్తుందని ఈ పంట ద్వారా రైతుకు ఖర్చులు పోగా ఎకరాకు సంవత్సరానికి 1,20,000 రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.ఈ పంట మన ప్రాంతంలో కొత్తగా సాగు చేస్తున్నారు కాబట్టి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేయడానికి వ్యవసాయ శాఖ మరియు ఉద్యాన శాఖ కలిసి వివిధ రైతు వేదికల్లో జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు ఆయిల్ పామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు ఈరోజు శివంపేట రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ అధికారులకు మరియు రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య తో పాటుగా లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ ప్రతినిధి శ్రీ కృష్ణ మరియు ప్రతినిధులతో పాటుగా సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొనడం జరిగింది

# 26 సంవత్సరాల తర్వాత కలిసిన చెడ్డీ దోస్తులు

## కల్మషం లేని స్నేహం కోసం ఎల్లప్పుడు నా గుండెల్లో మీరందరూ - సమ్మయ్య గౌడ్ చిలువేరు

## మనందరి జ్ఞాపకాన్నిచ్చే ఫోటో ఫ్రేమ్ పంచే అవకాశం నాకిచ్చినందుకు ధన్యుడను చిలువేరు సమ్మయ్య గౌడ్




మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్సి 1997-98 బ్యాచ్ స్నేహితులకు వారి బాల్య మిత్రులు చిలువేరు సమ్మయ్య గౌడ్ క్లాస్మేట్స్ అందరూ కలిసి దిగిన ఫోటో ను అధ్యక్షులు శాగంటి



రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి గొట్టం లక్ష్మణ్ మరియు సభ్యుల సమక్షంలో 131 మంది బాల్య మిత్రులకు అందజేశారు. కాగా వీరి సంఘం 2006 లో ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ మాట్లాడుతూ, అమ్మ ప్రేమ, స్నేహం ఈ రెండే జీవితంలో ముఖ్యం,తరాలు మారినా చెరిగిపోని అందమైన స్వప్నం స్నేహం,దూరం పెరిగినా, దేశం దాటినా మరిచిపోలేని మధుర జ్ఞాపకం స్నేహం,సారుప్య భావాలు గల వ్యక్తుల మధ్య చిగురించే కుసుమం స్నేహం, కాలాలు మారినా, కష్టాల చీకట్లో నీడలా తోడు గా నిలిచేది స్నేహం, జీవిత చరమాంకం వరకు మనకు అమృత జల్లులు, పంచె గొప్ప బంధం స్నేహం...!! ఇలాంటి బాల్య స్నేహం మీతో గడిపిన మధుర క్షణాలు జీవిత సుకృతం. మన పదవ తరగతి క్లాస్మెట్ లు అందరం జూన్ 23 వ తారీకున మనమందరం కలిసి మన బాల్య జ్ఞాపకాలను పంచుకున్న తీరు అమోఘం, అనిర్వచనీయం, మన ఉపాధ్యాయులను గౌరవించుకున్న , సత్కరించుకున్న తీరు వారి జీవితం లో తృప్తినిచ్చే మధుర క్షణం.మనమందరం కలివిడితో ఆరోజు గడిపిన రోజు నా జీవితంలో మర్వని రోజు, ఈ రోజు ఉన్నవాడు. మరు క్షణానికి ఏమైతాడో ఏమో అలాంటి తరుణంలో మన మదరం కల్సి దిగిన ఫోటో ఒక అందమైన జ్ఞాపిక. ఆ మరవని రోజు క్షణం ఎల్లప్పుడూ మన వెంటే ఉండాలని మన జ్ఞాపకాన్ని బందించిందే ఈ ఫోటో మనందరి ఇండ్లలో ఆ జ్ఞాపిక పదిలం. ఆ జ్ఞాపికను బహుకరణగా 131 మంది మన మిత్రులందరికీ పంచే అవకాశం నాకిచ్చినందుకు నాకు పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శాగంటి రాములు, ప్రధాన కార్యదర్శి వెంకట్ కన్నా, కోశాధికారి, గొట్టం లక్ష్మణ్, సభ్యులు గొట్టం సుభాష్, గొట్టం సతీష్, బుల్లోడు చందర్, పులిగిల్ల కిరణ్, కొండబోయిన అశోక్, యాకూబ్ పాషా, బాలాజీ, మేనక, కవిత, శారద, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. కృష్ణ మండల కేంద్రం రైతువేదికలో కృష్ణ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ వాకిటి శ్రీహరి గారు మరియు అధికారులు ప్రజాప్రతినిధులు



